ప్రజాశక్తి

గురువారం 17 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

రాజధాని ముంపునకు శాశ్వత పరిష్కారం

- మినీ రిజర్వాయర్ల నిర్మాణానికి ఆమోదం
- సిఆర్‌డిఎ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని గ్రామాల్లో భూములకు ముంపు సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన సిఆర్‌డిఎ 38వ అథారటీ సమావేశం నిర్ణయించింది. వివిధ వాగుల ద్వారా వచ్చే వర్షం నీటిని, కృష్ణానదికి భారీగా నీరు వచ్చినప్పుడు వచ్చే వరదను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాజధాని నగరంలో 34 రోడ్లు, మురుగు నీటి కాల్వలు, నీటిసరఫరా నెట్‌వర్క్‌లు, పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వరద నివారణ పనులు, పాలవాగు, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్, శాఖమూరు, నీరుకొండ, కృష్ణాయపాలెం రిజర్వాయర్‌లను విస్తరించాలనే అధికారుల ప్రతిపాదనలను ఆమోదించారు.

వరద నివారణ పనులు కోసం టెండర్ డాక్యుమెంట్‌ల రూపకల్పన, వంటి అన్ని అంశాలతో డిపిఆర్ రూపొందించేందుకు ఆర్వీ అసోసియేట్స్ సంస్థ టెండర్ దక్కించుకుంది. 2015 వరకూ అందుబాటులో ఉన్న వర్షపాతం డేటా ఆధారంగా ప్రస్తుత బ్లూ మాస్టర్‌ప్లాన్ రూపొందించి వరద నివారణ పనులు చేపడతారు. అయితే 2015 నుంచి 2024 వరకూ ఉన్న వర్షపాతం డేటాతో తాజాపర్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. వైకుంఠపురం వద్ద 5650 క్యూసెక్కుల నీటిని పంప్ చేసేలా పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. రాజధాని సమీపంలో ఉన్న తాడికొండ, అమరావతి, మేడికొండూరు, ఫిరంగిపురం ప్రాంతాల నుంచి వచ్చే వివిధ రకాల వాగులను నియంత్రించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కొండవీటి వాగు, పాలవాగులకు, గ్రావిటేషన్ కెనాల్ రికార్డు స్థాయి వర్షం వచ్చినా నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని తలపెట్టారు. ఉండవల్లి, వైకుంఠపురంలో పంపింగ్ స్టేషన్‌లు పెట్టాలని నిర్ణయించారు. ఉండవల్లి పంపింగ్ స్టేషన్‌ను మరింత విస్తరించనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో టెండర్లు పిలవనున్నారు.

మాస్టర్ ప్లాన్ ప్రకారం 2014 నుంచి 2019 మధ్య కాలంలో చేపట్టిన రాజధాని అభివృద్ధి పనులు గత ప్రభుత్వం పనులను మధ్యలోనే నిలిపేయడంతో అభివృద్ధి పనులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. దీంతో అభివృద్ధి పనులను తిరిగి చేపట్టేందుకు, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు సాంకేతిక నిపుణుల కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో చేసిన పనులను ఆపివేసి మళ్లీ కొత్తగా టెండర్లు ఇవ్వాల్సి ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో అసైన్డ్ భూములు కలిగిన రైతులకు కూడా వార్షిక కౌలు సొమ్ము వారి ఖాతాల్లో జమ చేశామని మంత్రి నారాయణ వివరించారు. కృష్ణా నదికి రికార్డు స్థాయిలో వరద వస్తున్నందున కృష్ణా కరకట్ట రోడ్డు డిజైన్ మార్పు చేసి నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. 2015 నుంచి 2018 కాలంలో భూ సమీకరణలో భూములు ఇవ్వని వారిలో ఇప్పటి వరకు 200 ఎకరాలకు తమ అంగీకార పత్రాలు ఇచ్చారని, ఇంకా భూములివ్వని వారి నుంచి భూ సేకరణ ద్వారా తీసుకోవాలని యోచిస్తున్నామని తెలిపారు.

సాగర్ జలాశయానికి మళ్లీ వరద

8 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ జలాశయానికి మరోసారి వరద ఉధృతి పెరిగడంతో బుధవారం సాగర్ ప్రాజెక్టు 8 క్రస్టు గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి 64,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయానికి 1,08,782 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా అదేమొత్తంలో దిగువకు వదిలేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు, నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా అంతే మొత్తంలో నీరు నిల్వ ఉంది. సాగర్ జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పతి కొనసాగుతోంది.

5 నుండి నిరక్షరాస్యులకు ఉల్లాస్

- 5 లో

భవిత కేంద్రాల నిర్వహణ అగమ్యగోచరం

4 లో

ముందు మాతో మాట్లాడండి

శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ, పాడిగింపు నేపథ్యంలో వ్యాపారులకు నష్టం లేకుండా చూడాలి : అరండల్‌పేట, బ్రాడీపేట దుకాణదారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

మాట్లాడుతున్న మట్టుపల్లి వెంకట సుబ్బారావు

గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి స్థానంలో నాలుగులైన్ల కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టే ముందు బ్రాడీపేట, అరండల్‌పేట స్థానిక వ్యాపారులు, ప్రజల అభిప్రాయాలు కూడా వినాలని వ్యాపారుల సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక గీతాకేఫ్‌లో బుధవారం రాత్రి అరండల్‌పేట, బ్రాడీపేట ప్రాంతాలకు చెందిన వ్యాపారులు సమావేశమయ్యాయి. అరండల్‌పేట, బ్రాడీపేట ఓనర్స్, షాపు కీపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మట్టుపల్లి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ 50 ఏళ్లుగా తాము ఈ ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటున్నామని, విస్తరణ, పొడిగింపుతో బ్రిడ్జి నిర్మాణం వల్ల తమకు ఎన్నో ఇబ్బందులు వస్తాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిని యథాతథంగా కొనసాగిస్తూ ఆధునాతన టెక్నాలజీతో ఎవరికి ఇబ్బంది లేకుండా ఫైవోర్ నిర్మించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల క్రితమే బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదన రాగా తాము కోర్టుకు వెళ్లి స్టే ఉత్తర్వులు తెచ్చుకున్నామని తెలిపారు. అంతేగాక ప్రస్తుత బ్రిడ్జిని కొనసాగిస్తూ ట్రాఫిక్ క్లియరెన్సుకు ఉన్న పలు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా

2లో

ఆర్వోబీకి అధికారిక ఉత్తర్వులు

గుంటూరులోని శంకర్ విలాస్ వంతెన నాలుగు లైన్ల విస్తరణ – ఆర్వోబీ నిర్మాణానికి రూ.98 కోట్లు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సందీప్ కుమార్‌సింగ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు అందాయి.

నష్టపరిహారం కోసం ఖాళీ కంచాలతో

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎసిసి సిమెంట్ కార్మికుల ఆందోళన
- 40 ఏళ్లుగా అన్యాయం చేస్తూనే ఉన్నారని ఆగ్రహం
- భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, కోర్టు ఆదేశాల మేరకు పరిహారం ఇప్పించాలని డిమాండ్

నిరసనలో మాట్లాడుతున్న వై.నేతాజి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ ఎసిసి సిమెంట్ కార్మికులు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిమెంట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఖాళీ కంచాలతో నిరసన తెలిపారు. వీరికి సంఘీభావంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ 1993లో ఎసిసి యాజమాన్యం సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ చేసిందని, నష్టపరిహారం కోసం కార్మికులు 40 ఏళ్లుగా పోరాడుతున్నా సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కాని, ప్రభుత్వ అధికారులు గాని పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికులు సెంట్రల్ లేబర్ ట్రిబ్యునల్ హైకోర్టును ఆశ్రయించగా ఎసిసి భూములు అమ్మి నష్టపరిహారం చెల్లించాలని కోర్టు గుంటూరు జిల్లా కలెక్టర్‌కు 2015లో ఆదేశించిందని గుర్తు చేశారు. లాకౌట్ అనంతరం 15 మంది కార్మికులు మానసిక ఆందోళన, అనారోగ్య కారణాలతో మరణించారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి నారా లోకేష్ అయినా సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు మాట్లాడుతూ పాలక పక్షాలు ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నా యని మండిపడ్డారు. సిమెంట్ కంపెనీని అర్ధాంతరంగా లాకౌట్ చేయడంతో కార్మికుల కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎసిసి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల యూనియన్ కార్యదర్శి కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ ప్రస్తుతం కంపెనీ భూములను ప్రైవేట్ వ్యక్తులు అనధికారింగా

2లో

స్కేటింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ ఆన్స్ విద్యార్థి

ప్రజాశక్తి - క్రోసూరు

గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో గత మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ స్కేటింగ్ పోటీల్లో స్థానిక సెయింట్ ఆన్స్ విద్యార్థి మన్నెం జ్ఞానేశ్వర్ అండర్-11 500 మీటర్స్‌లో రెండో స్థానం సాధించినట్లు హెచ్‌ఎం సిస్టర్ మేరి రజిత తెలిపారు. కాకినాడలో ఈనెల 18, 19, 20 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జ్ఞానేశ్వర్ పాల్గొననున్నట్లు చెప్పారు. జ్ఞానేశ్వర్‌ను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

గొర్రెల్లో నట్టల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

గొర్రెలు, మేకలలో నట్టల నివారణకు అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోందని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్ల పశువైద్యశాల వద్ద గొర్రెలకు నట్టల నివారణ మందును వేసే కార్యక్రమాన్ని పశు వైద్య సహాయ సంచాలకులు శ్రీనివాసమూర్తితో కలిసి జగ్గారావు బుధవారం ప్రారంభించారు. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలకు వచ్చే రోగాలతో వాటి యజమానులు నష్టపోయేవారని, ఇప్పుడు ప్రభుత్వం నాణ్యమైన మందును ఉచితంగా అందిస్తుందని చెప్పారు. మండలంలో 16 వేల గొర్రెలు ఉన్నాయని, నాలుగు బృందాలుగా పశువైద్య సిబ్బంది నట్టల నివారణ మందును వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్యురాలు ఎం.సునీత, టిడిపి నాయకులు ఇడుపులపాటి హనుమయ్య, దండే సురేష్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన శివారెడ్డి

ప్రజాశక్తి - యడ్లపాడు

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కె.శివారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

బొడ్రాయి పున : ప్రతిష్ట

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 తాళ్లూరు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహాయంతో బొడ్రాయి పున్నప్రతిష్ట కార్యక్రమం బుధవారం జరిగింది. అనంతరం అన్నదానాన్ని టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్ ప్రారంభించారు. మాజీ ఎంపీపీ జి.బాబురావు, నాయకులు ఎం.సాగర్, ఎన్.మల్లికార్జున, పి.శివయ్య పాల్గొన్నారు.

సిపిఆర్‌పై ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్లో అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో గల ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్ లో మంగళగిరి ఎయిమ్స్ వైద్య బృందం చే అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ హార్ట్ రి స్టార్ట్ డే సందర్భంగా బుధవారం హార్ట్ అటాక్ వచ్చినప్పుడు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి విద్యార్థులకు వివరించారు. సిపిఆర్ గురించి కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ వైద్యులు డాక్టర్ రాజేష్, కోఆర్డినేటర్ డాక్టర్ సత్యానంద్, అధికారి హేమంత్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సింధే బాలకృష్ణ, ఎస్ సరళ కుమారి, రామ్ చంద్, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

వృధాగా పోతున్న తాగునీరు

ప్రజాశక్తి-తాడేపల్లి : ప్రజల ముంగిట్లోకి చేరవలసిన మంచినీరు వధాగా పోతుంది. లక్షలాది రూపాయలు ప్రజల సొమ్ము వెచ్చించి ప్రజలకు అందాల్సిన తాగునీరు డ్రైనేజీలో కలిసి వృధాగా పోతుంది. పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్. 15వ వార్డులో ఈ పరిస్థితి నెలకొంది. ఇంజనీరింగ్ విభాగం అధికారులు తక్షణమే స్పందించి వధాగా పోతున్న మంచినీటిని అరికట్టాలని స్థానిక వార్డు ప్రజలు కోరుతున్నారు.

దీక్షల్లో మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు

సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపల్ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులలో కొందరి పేర్లు ఇంకా ఆప్కాస్ లో నమోదు కాలేదని వంకలు చూపుతూ ఏళ్ల తరబడి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి అమరారపు సాల్మన్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల పేర్లు ఆప్కాస్ లో నమోదు అయ్యేవరకు "సి బిల్లు " ద్వారా వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఈ నెల 20 వ తేది తరువాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు,సహజ మరణం చెందినవారు 9 మంది ఉన్నారని వారి స్థానంలో మతుల కుటుంబంలో ఒకరికి చనిపోయిన కార్మికుని ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీరిలో ఇప్పటికే కొంతమంది పనిచేస్తున్నారని ఆప్కాస్ లో పేరు నమోదు కాకపోవడంతో 2 ఏళ్ల నుండి కూడా వేతనాలు రాని పరిస్థితి నెలకొందన్నారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించడంతో పాటు మతుల కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి మల్లయ్య యోహాను పిట్ట ఏసు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు మద్దతు

పల్నాడు జిల్లా కేంద్రంగా నరసరావుపేట ఆవిర్భవించడం పట్టణీకరణ విస్తరణ జరగడం వంటి నేపథ్యంలో మున్సిపల్ కార్మికులను ఉద్యోగులను పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ రాజకీయ వేధింపులు పేరిట ఉద్యోగులను,కార్మికులను తొలగించడం వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు తగదని ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మండిపడ్డారు. గత 14 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన నిరసన బుధవారం 14 వ రోజుకు చేరుకోగా రిలే నిరాహారదీక్షలు 2వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు మద్దతు తెలిపి పూలమాల వేసి ప్రారంభింపజేసిన అనంతరం గోపాలరావు మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షణ్యముగా ఆగస్టు మొదటి తేదీ నుండి రాజకీయ వేధింపులలో భాగంగా మున్సిపల్ కమిషనర్ విధులనుండి తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఉద్యోగులకు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమానికి పాటుపడాల్సి ఉండగా ఇందుకు భిన్నంగా వేతనాలు ఇవ్వకపోవడం రాజకీయ వేధింపులలో భాగంగా తొలగించడం తగదని విమర్శించారు తక్షణమే తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ జస్వంతరావుకు వినతిపత్రం అందజేశారు. వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రతను కల్పించాలని కక్షపూరితమైన చర్యలను విడనాడాలన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు చేసే పోరాటానికి రైతు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికారుల బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, యూనియన్ ఇంజనీరింగ్ విభాగం పట్టణ అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, ఉద్యోగులు బత్తుల నాగమల్లేశ్వరి, శివరాత్రి రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, షేక్ మహబూబ్ బాషా, షేక్ సైదా, పోలూరి రమణ, షేక్ మహబూబ్ సుభాని,అక్కి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం కోసం ఖాళీ కంచాలతో

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముకుంటున్నారని, ఆ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సీతారామయ్యకు సిఐటియు, ఎఐటియుసి, వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. నిరసనకు టిఎన్‌టియుసి మద్దతు తెలిసింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, డి.వెంకటరెడ్డి, ఎన్.దుర్గారావు, సాంబయ్య, ఎఐటియుసి నాయకులు టి.వెంకటయ్య, సిపిఐ (ఎంఎల్) నాయకులు కె.కోటయ్య, ఎఐఎఫ్‌టియుసి నాయకులు నాగేశ్వరరావు, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు బాష, శారద, సి.ఆదినారాయణ, నాగేశ్వరరావు, యెహోషువ, సూర్యప్రకాష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ముందు మాతో మాట్లాడండి

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించాలన్నారు. డొంక రోడ్డులోని మూడు వంతెనల వద్ద విస్తరణ చేయాలని, అమరావతి రోడ్డు, శంకర్ విలాస్ మీదుగా ఒన్‌టౌన్‌కు వెళ్లే వారిని డొంకరోడ్డు మూడు వంతెనల గుండా వాహనాలను పంపడం ద్వారా బ్రిడ్జిపై ట్రాఫిక్‌ను తగ్గించవచ్చని చెప్పారు. ప్రస్తుత బ్రిడ్జిని పొడిగించడం వల్ల శంకర్‌విలాస్‌లో ఉన్న సమస్య అరండల్‌పేట పోలీసు‌స్టేషన్ వద్ద వస్తుందే తప్ప ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదన్నారు. ఈ మేరకు నగర కమిషనర్, ఆర్‌అండ్‌బి అధికారులకు వారు వినతిపత్రం ఇచ్చారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు ఎన్.వి.గురుదత్తు, పి.నారాయణ మూర్తి, బి.శ్రీనివాసరావు, కె.చెంచారావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

బోరుగడ్డ అనిల్ అరెస్ట్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బోరుగడ్డ అనిల్ ను బుధవారం రాత్రి పోలీసులు అదుపులో తీసుకున్నారు. గుంటూరు వేలంగిణి నగర్ లోని అనిల్ నివాసం పై దాడి చేసి పట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఆదేశిస్తే చంద్రబాబును, పవన్ కళ్యాణ్ ను చంపేస్తానని ప్రకటించిన బోరుగడ్డ అనిల్ ఎన్నికల ఫలితాలు రాగానే అజ్ఞాతంలోకి వెళ్ళాడు. 10 రోజుల క్రితం ఆయన గుంటూరు చేరుకున్నాడని సమాచారంతో పోలీసులు బుధవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. తన భర్తను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని అనిల్ భార్య మౌనిక ఆరోపించారు.

సింగరాజు వెల్ఫేర్ సొసైటీ వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్‌లో అనన్య హాస్పిటల్ అధినేత సింగరాజు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ ఆధ్వర్యంలో హాస్పిటల్ ప్రాంగణంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సింగరాజు సాయికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాగునీరు కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి నేపథ్యంలో పేదలు ఇబ్బంది పడుతున్నారని, తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండేళ్ల క్రితం నిత్య చలివేంద్రాలన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. మాచర్ల, గురజాల, పిడుగురాళ్ల, దాచేపల్లి వంటి పట్టణాలతో పాటు ఆయా మండలాలకు చెందిన ప్రజలు వారి ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు పల్నాడు బస్టాండ్‌కు వస్తుంటారని, ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది, స్థానిక ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రధానంగా అర్ధరాత్రి సమయంలో దుకాణాలు మూసి ఉండే క్రమంలో దాహం తీర్చుకునేందుకు ప్రయాణికులు ఇబ్బంది లేకుండా ఈ ఏర్పాటు చేశామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, మాస్కులు, ఆహారం, కూరగాయలు, బియ్యం పంపిణీ చేశామని గుర్తు చేశారు

ఇద్దరు దొంగల అరెస్టు

రూ.రూ.5.15 లక్షల సొమ్ము స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గతనెలలో గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఓ సంస్థలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు బుధవారం అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వంశీధర్ తెలిపారు. నిందితులను బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. గుంటూరు నగరంలోని శారదా కాలని, స్వర్ణభారతి నగర్ కు చెందిన ఇద్దరిని గుంటూరు నగరంలోని నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వై జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.5,15,000 లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

పోలీస్ సిబ్బందితో మంత్రి మనోహర్ సమీక్ష

ప్రజాశక్తి తెనాలి

పోలీసు అధికారులు, సిబ్బందితో రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం రాత్రి తెనాలి క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిపారు. పెండింగ్ కేసులు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షలో డిఎస్పి బి జనార్ధన్ రావు, తహసిల్దార్ కె వి గోపాలకష్ణ,, సిఐలు బి శ్రీనివాసరావు ఎస్ రమేష్ బాబు , ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రెంటచింతల : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పాలువాయి జంక్షన్ లో బుధవారం జరిగినది. పోలీసుల వివరాల ప్రకారం పాలువాయి గేట్ గ్రామానికి చెందిన జివిశెట్టి శ్రీను (37) వ్యవసాయ పనుల నిమిత్తం పాలు వాయి జంక్షన్‌కి వచ్చారు. అనంతరం ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో మాచర్ల నుండి గుంటూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య వెంకటేశ్వరమ్మ, ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య వెంకటే శ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సిహెచ్ నాగార్జున తెలిపారు.

అభివృద్ధికి నిధులివ్వండి : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యే గళ్ళ మాధవి కోరారు. బుధవారం రాష్ట్ర సచివా లయంలో మంత్రి పయ్యావుల కేశవ్ తో ఎమ్మెల్యే గళ్ళ మాధవి భేటి అయ్యారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలో పలు సమస్యలు వివరించారు. నగరంలోపలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వీటికి నిధులు ఇవ్వాలన్నారు. రాజధాని ప్రాంత నగరం కావడంతో గుంటూరులో కనీస మౌలిక సదుపాయాలు కల్పన కోసం నిధులు కేటాయించాలని కోరారు.

పాస్‌పోర్టు పోయినది

పెదవల్లి పవన్ కుమార్ అను నేను ఈ నెల 1వ తేదిన పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామములోని నా స్వగృహము నుండి జిరాక్స్ తీయించు నిమిత్తము గ్రామములోని బొడ్డురాయి సెంటరుకు వెళ్తుండగా **V7036935** నంబరు గల నా యొక్క ఒరిజినల్ పాస్పోర్టు మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు దయచేసి తెలియపరచగలరు.

పెదవల్లి పవన్‌కుమార్, తండ్రి: లక్ష్మీనారాయణ,
డోర్ నెం.5-57, గణపవరం గ్రామము,
నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా.
సెల్ నెం. 8519841937.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

తుళ్లూరు మండలం వడ్డమాను గ్రామానికి చెందిన భీమన వెంకట నరసయ్య S/o అయ్యన్న అను నాకు అమరావతి మండలం వైకుంఠ పురం గ్రామ రెవెన్యూలో సర్వే నెం.239/1 లో 1 ఎకరం 11 సెంట్లు విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమి కలదు. సదరు వ్యవసాయ భూమికి చెందిన టైటిల్ డీడ్, ఒరిజినల్ డాక్యుమెంట్ (నెంబర్ 257 /1985 అమరావతి SRO) వడ్డమాను గ్రామము నుంచి తుళ్లూరు తహశీల్దార్ కార్యాలయంకు వాహనంలో వెళుతుండగా దారిలో ఎక్కడో పోయినవి. దొరికిన వారు 9985853884 నెంబర్‌కు తెలియజేయగలరు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఆరదల శ్రీనివాసరావు, తండ్రి : గణేశ్వరరావు (లేటు), గుంటూరుజిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం కాపురస్తుడు విజయభాస్కర్ నగర్, డోర్ నెం. 21-85 నివాసం నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పొందిన పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, అలవాల గ్రామం, **సర్వే నెం. 194-1 (33 సెంట్లు), 194-2 (16 సెంట్లు) ఈ మొత్తం 49 సెంట్లు గల దస్తావేజు నెం.11223/2015** స్థలంకు చెందిన ఒరిజినల్ దస్తావేజు ది. 09-10-2024 నిమిత్తం జిరాక్స్ కొరకు నంబూరు గ్రామంలోని ఇంటివద్ద నుండి హాస్పిటల్ సెంటర్ వైపు ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో జారిపడిపోయినది. వెనుతిరిగి వచ్చి ఎంత వెదికినా దొరకలేదు. కావున దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌నకు తెలియజేయగలరని కోరుకుంటున్నాను.

ఇట్లు
ఆరదల శ్రీనివాసరావు,
విజయభాస్కర్‌నగర్, నంబూరు.
సెల్‌నెం. 9030376115

దస్తావేజులు పోయినవి

గుంటూరుజిల్లా, తెనాలి పట్టణం, 7వ వార్డుకి చెందిన ఎం.కుసుమకుమారి W/o ఎం.సుబ్బారావు, ఎం.సుధాకర్ S/o సుబ్బారావు, ఎం.వెంకటరత్నం S/o సుబ్బారావులకి సంబంధించిన వేమూరు గ్రామం పరిధిలోని పొలం దస్తావేజులు నెంబర్లు 251/1980, 250/1980, 209/1980 లలో సర్వే నెం.17/1లో 0.7350 సెంట్లు, సర్వే నెం.186-2లో 2 యకరాల .0100 సెంట్లు, సర్వే నెం.19లో 0.2375 సెంట్లు, సర్వే నెం. 34/సి5లో 0.7300 సెంట్లు, అలానే తెనాలి పట్టణం బోసురోడ్డు పరిధిలో గల దస్తావేజుల నెంబర్లు 3885/2002, 2415/1970లలో సర్వే నెం.5లో చ.గ. 57 లు, సర్వే నెం.786/1995లో చ.గ. 70.66లు గల దస్తావేజుల ఒరిజినల్ కాపీలను గుంటూరులో వుండగా నివాస ప్రాంతం తెనాలికి ద్విచక్రవాహనం కవర్‌లో పెట్టుకొని అక్టోబర్ 14, 2024న తీసుకు వస్తుండగా తెనాలి మండలం, అంగలకుదురు సమీపంలో జారిపోయాయి. ఎంత వెదికిననూ దొరకలేదు. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
ఎం.వెంకటరత్నం S/o సుబ్బారావు,
డోర్‌నెం. 22-5-45, కొత్తపేట.
తెనాలి. సెల్ నెం. 9246444788

GENERAL NOTICE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: MANGALAGIRI
I.P. No. 29 / 2024

BETWEEN :
Damuluri Naga Raju, S/o.Venkateswarlu,R/o. Karlapudi(V),Amaravathi (Md),Palnadu Dist.
.... Petitioner

And

1)Shaik Mastan Vali, S/o. Pakeer Sahab, R/o. D.No.7-61,Mothadaka(V),Tadikonda(Md),Guntur Dist., 2) Kundakarla Sambasiva Rao, S/o.Nageswara Rao, R/o.D.No.18-39-107, Kotireddy Bazar, Sangadi Gunta, Guntur(City&Dist.). ... Respondents

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు, ఆర్-1 అయిన షేక్ మస్తాన్ వలిని ఇన్ సాల్వెంటుగా డిక్లేర్‌చేసి, ది.13-10-2023న ఆర్-2 అయిన కుందకర్ల సాంబశివరావు గారి పేరుతో వ్రాసిన విక్రయ దస్తావేజు నెం.11611/2023 యస్.ఆర్.ఓ.గుంటూరు దస్తావేజును రద్దు పరిచి, దస్తావేజు తాలూకు బి-1 షెడ్యూలు ఆస్తిని కోర్టులో వేలంవేయించి తన సొమ్ము ఇప్పించ మని కొరుచూ పిటీషన్ దాఖలుచేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైన అభ్యంతరములు ఉంటే తెలుపు కొన వలసినదిగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం **ది:29-10-2024కి** వాయిదావేసినారు. కావున ఆరోజున **ఉ॥గం॥10:30ని॥**లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీతరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షే పణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులమేరకు).
వాయిదా తేది: 29-10-2024.

నెల్లూరి సింగరయ్య, ఆరెగకూటి రామ్మోహన్ రెడ్డి
పిటీషనరు తరపు న్యాయవాదులు, గుంటూరు, సెల్ : 98490 65847

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) : TENALI
I.A. 496/2019 in O.S. 16/2013

Between :
Kolli Seetharami Reddy (died) and others
..... Petitioners

Vs

Alla Venkata Subbamma (died) and others
..... Respondents

To,
16th Respondent Annapareddy Naga vardhani, W/o Suryanarayana Reddy, R/o Nutakki Village, Mangalagiri Mandal, Guntur District.

ఈ పై నెంబరు Final Decree Petition లో మీకు ఎన్నిసార్లు Beta కట్టినను నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ దయచేసినారు. మీకు ఈ పేపరు పబ్లికేషన్ ఆర్డర్ ద్వారా తెలియపరచడమైనది. కావున ది. 25-10-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టుకు హాజరయి మీ ఆక్షేపనలు తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షంగా విచారించబడును.

వాయిదాతేది : 25-10-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

సిహెచ్.వెంకటేశ్వరరావు,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్, తెనాలి.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. 14/2024 in O.S.No.76/2006

బిట్వీన్ :
కూనిశెట్టి వెంకట శ్రీనివాసరావు (డైడ్) మరియు 4 గురు ఇతరులు .... DHRs/ Petitioners
పొలిశెట్టి కృష్ణమూర్తి (డైడ్) మరియు 5 గురుఇతరులు ..... Jdrs / Respondent

To,
R-2 ;పొలిశెట్టి శ్రీనివాసరావు, తండ్రి : కృష్ణమూర్తి (లేట్), వ్యాపారం, కేరాఫ్ బొజ్జ సత్యనారాయణ, డోంర్ నెం. 16-4-26, భావనారుషి ఆలయం ఎదురురోడ్డు, 4వ లైన్, సంపూర్ణమ్మ ఆలయం ప్రక్కన, సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
R-5 ; పువ్వాడ లక్ష్మి, భర్త: దినేష్, ఆర్/ఓ డోర్ నెం. 21-11-8, కేరాఫ్ అరుణ స్టీల్స్, గంటలమ్మ చెట్టు వీధి, గుంటూరు టౌన్, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇ.పి.లో రెస్పాండెంట్ 2 మరియు రెస్పాండెంటు 5 వారులు రెస్పాండెంట్స్ అయిన మీకు పైన ఇ.పి.లో నోటీసులు ఆర్డరు చేయగా పలుమార్లు మీకు కోర్టు నోటీసులు పంపగా బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఇందలి DHRs/ Petitioners మీకు నోటీసులు నిమిత్తం కోర్టు వారి అనుమతితో పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపమని ఆర్డరు జారీ చేయటమైనది. సదరు ఇ.పి.లో మీకు గల అభ్యంతరాలను మీరు స్వయంగా గానీ, లేదా నాయవాది ద్వారా గానీ ది. 17-10-2024 తేదీ లోగా మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, నరసరావుపేట వారి సమక్షంలో వాయిదా తేదీన ఉదయం 10-30 గం.ల లోపు హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు ఇ.పి.లో మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : ది.17-10-2024

దాసరి ఉదయశ్రీ,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట.
సెల్ :924726929

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P.No.74/2024

Between:
Pothula Pavani Jyothsna, W/o. Varahagiri Venkata Ashok, R/o.Door No.1-23-B, C-91, Park Line, S.V.N Colony, Guntur City...
.... Petitioner

And

Supreme Petrochem Ltd, 11, Solitaire Corporate Park, 5th Floor, 167, Guru Hargovindji Mar, Chakala, Andheri (East), Mumbai, Maharashtra, 400093
...... Respondent.

పై నెంబరు O.P లోని పిటీషనరు, చట్టపల్లి లక్ష్మీ నరసింహారావు మరియు చట్టపల్లి లలిత గారలు జీవించియున్న కాలంలో రెస్పాండెంటు వారి కంపెనీలో Folio No.SPS202829 , Cert No.377829 , Start Dist. No.0097698958, End Dist. No.0097699790 Shares:833లు దరిమిలా వారి యొక్క బెనిఫిట్స్, వగైరాలు పిటీషనరు పొందుటకై వారసత్వ సర్టిఫికెట్ పొందుట కొరకు దాఖలు చేయగా శ్రీకోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము ది: 28-10-2024 కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం. 10-30ని.లకు ఆక్షేపణలు ఉన్నవారు పై కోర్టువారి యెదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 28-10-2024.

బి.బి.లక్ష్మయ్య,
పిటీషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్ నెం. 9603316826

NOTICE
IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
A.S.NO: 114/2024

Between:
Sudha Transport Rep.by its Propritor, D.Srnivasa Rao Appellant/D-1

And

New India Assurance Company Ltd, Guntur Rep. by its Senior Divisional manager and Others .... Respondents

To,
R-3: Shaik Jani Basha,S/o Azeem, Lorry Owner, R/o. Door No.19-7-532/11, 2nd Lane, Kabadi Gudem, Sangadigunta, Guntur City, Guntur District-522003.

పై నెంబరు అప్పీలు దావా లో 3వరెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈపేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 23-10-2024కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది: 23-10-2024

కళ్యాణం కృష్ణమూర్తి,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
సీతారామ్ నగర్ 5వలైను,
గుంటూరు.సెల్: 94402 60914

ప్రకటన
మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం. 634/2021

బిట్వీన్ :
తూమాటి ప్రసాదరావు ....వాది

వర్సెస్

బొడ్డు శ్రీనివాసరావు .... ప్రతివాది

ప్రతివాది :
బొడ్డు శ్రీనివాసరావు, టీచర్, తండ్రి : లక్ష్మయ్య, యం.పి.పి.స్కూల్, రామచంద్రాపురం, ఫణిదం శివారు గ్రామం, సత్తెనపల్లి రూరల్ మండలం, పల్నాడుజిల్లా. ప్రస్తుతం : యం.పి.పి. స్కూల్, చింతపల్లి గ్రామం, పిన్‌కోడ్- 522614, కారంపూడి మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 24-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదాతేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 24-10-2024
సత్తెనపల్లి.
తేది : 16-10-2024

నలబోతు వెంకటేశ్వర్లు,
అడ్వకేట్, నోటరీ
సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
సెల్ నెం : **92908 75099, 80991 75099**

ప్రకటన
మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం. 575/2021

బిట్వీన్ :
తూమాటి నాగలక్ష్మి ....వాది

వర్సెస్

చింతపల్లి శ్రీనివాసరావు .... ప్రతివాది

ప్రతివాది :
చింతపల్లి శ్రీనివాసరావు, తండ్రి : వెంకటాద్రి, నివాసం : ఇంటినెం. 5-10-14/3, రంగా విగ్రహం దగ్గర, నాగార్జుననగర్, సత్తెనపల్లి పట్టణం, పిన్‌కోడ్ - 522403. పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 23-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదాతేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది : 23-10-2024
సత్తెనపల్లి.
తేది:16-10-2024

నలబోతు వెంకటేశ్వర్లు,
అడ్వకేట్, నోటరీ
సత్తెనపల్లి, పల్నాడుజిల్లా.
సెల్ నెం : **92908 75099, 80991 75099**

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISON) :: CHILAKALURIPET
E.P. NO. 63/2024 IN O.S. NO. 346/2020

బిట్వీన్ :
కల్లి సాంబిరెడ్డి ..... డిహెచ్ఆర్

మరియు

మానుకొండ వీరారెడ్డి తండ్రి : కోటిరెడ్డి, వయస్సు 58 సం॥లు, R/o. చాలెస్ కాన్వెంట్ సమీపంలో, విశ్వబ్రాహ్మణ వీధి, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా. ..... జెడిఆర్

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది/ జెడిఆర్ అయివున్నారు. శ్రీకోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 28-10-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-10-2024

డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కోర్టులో నరసరావుపేట
A.S No. 36/2024

Between:
పాలడుగు ఇందిరా భారతి అండ్ అదర్స్.
... అప్పిలెంట్స్

మరియు

పాలడుగు వెంకటరాయడు (డైడ్) అండ్ అదర్స్
... రెస్పాండెంట్స్

To,
R5) పాలడుగు చైతన్య w/o వెంకటరాయుడు (late) R/o flat no. 22, గరుడాద్రి టవర్స్, 1st లైన్, మారుతి నగర్, గుజ్జనగుండ్ల, గుంటూరు జిల్లా.

పై నెంబరు అప్పీలులో అపెలెంట్స్ R5 అయిన మీపైన పార్టీషన్ దావా పై అప్పీలు దాఖలు చేయగా, మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపించిననూ ముట్టనందున సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా, పేపర్ ప్రకటన ద్వారా 01-11-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల Ex-party చేసి మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

వాయిదా ది. 01-11-2024

పంగులూరి ఆంజనేయులు చౌదరి
అడ్వకేట్, నరసరావుపేట.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISON) :: CHILAKALURIPET
E.P. NO. 67/2024 IN O.S. NO. 142/2022

బిట్వీన్ :
వూట్ల రామారావు ..... డిహెచ్ఆర్

మరియు

గణేశుని హరిబాబు, తండ్రి : వెంకటేశ్వర్లు, వయస్సు 46 సం॥లు, వ్యవసాయం, R/o. విశ్వబ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడు రోడ్డు, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా. ..... జెడిఆర్

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది/ జెడిఆర్ అయివున్నారు. శ్రీకోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 28-10-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-10-2024

డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISON) :: CHILAKALURIPET
E.P. NO. 64/2024 IN O.S. NO. 212/2021

బిట్వీన్ :
మానుకొండ వీరనాగిరెడ్డి ..... డిహెచ్ఆర్

మరియు

మానుకొండ వీరారెడ్డి తండ్రి : కోటిరెడ్డి, వయస్సు 58 సం॥లు, R/o. చాలెస్ కాన్వెంట్ సమీపంలో, విశ్వబ్రాహ్మణ వీధి, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా. ..... జెడిఆర్

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది/ జెడిఆర్ అయివున్నారు. శ్రీకోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 28-10-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-10-2024

డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISON) :: CHILAKALURIPET
E.P. NO. 65/2024 IN O.S. NO. 89/2018

బిట్వీన్ :
మేక సుబ్బారెడ్డి ..... డిహెచ్ఆర్

మరియు

మానుకొండ వీరారెడ్డి తండ్రి : కోటిరెడ్డి, వయస్సు 58 సం॥లు, R/o. చాలెస్ కాన్వెంట్ సమీపంలో, విశ్వబ్రాహ్మణ వీధి, చిలకలూరిపేట పట్టణం, పల్నాడుజిల్లా. ..... జెడిఆర్

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాది/ జెడిఆర్ అయివున్నారు. శ్రీకోర్టు వారి నుంచి ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 28-10-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ చేసుకోవలసినది. లేనిచో మీ పరోక్షమున వాయిదా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 28-10-2024

డి.వి.నాగరాజు,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
చిలకలూరిపేట.



పేద విద్యార్థులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని శ్రీనగర్‌కు చెందిన పందిటి సుమంత్ కూమార్ నీట్‌లో అర్హత సంపాదించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని తెలుసుకొని వారికి చదువుల నిమిత్తం రూ.50 వేలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం అందించారు. అంతేకాకుండా సుమంత్ కుమార్‌కు ఐదేళ్లపాటు ఏడాదికి రూ.5 వేలు చొప్పున రూ.2.5 లక్షలు తానే అందిస్తానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థి చెరుకుపల్లి నవదీప్‌కు రూ.25 వేలను అందించారు.

వినుకొండలో 'కాల్ యువర్ ఎమ్మెల్యే'

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'కాల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని ప్రజలు 70755 27666 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను చెప్పుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు పోస్టర్‌లను వినుకొండలోని తిమ్మాయపాలెం రోడ్డులో ఉన్న వై కన్వెన్షన్ హాల్‌లో టిడిపి విస్తృత సమావేశంలో బుధవారం ఆవిష్కరించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి ఇప్పటికే ప్రజా దర్బార్ ప్రారంభించామని, ఇకపై వారంవారం తానే ఒక మండలానికి వెళ్లి ప్రజల సమస్యలపై ఆర్జీలు తీసుకుంటానని, ఎక్కడి సమస్యలకు అక్కడ పరిష్కారం చూపుతామని అన్నారు. దీనికి అదనంగా కాల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ఉంటుందన్నారు.

విచ్చలవిడిగా పశువుల సంచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలోని రహదారులపై పశువుల సంచారం రోజురోజుకూ అధికమవుతోంది. ప్రధాన రహదారులతో పాటు చిన్నాచితక రహదారులపై ఆవులు, కోడెదూడల సంచారంతో వాహనాదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. పశువులు ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటున్న సమయంలో రోడ్లపై ప్రయాణించే వారు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళ్లలో అయితే రోడ్లపై ఉన్న పశువులు కనిపించక పలువురు ప్రమాదాల బారిన పడిన సందర్భాలూ ఉన్నాయి. మరోవైపు విచ్చలవిడిగా తిరుగుతున్న పశువులు చిరువ్యాపారులు, తినుబండరాల దుకాణాల వారు, తోపుడు బండ్ల వ్యాపారాలపై దాడులు చేస్తున్నాయి. రోడ్ల వెంట పండ్లు, కూరగాయాలు అమ్ముకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సత్వరం స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

భవిత కేంద్రాల నిర్వహణ అగమ్యగోచరం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అందని పరికరాలు - విడుదలవ్వని నిర్వహణ ఖర్చులు - వికలాంగ బాధితులకూ నిలిచిన సాయం

వివిధ రకాల వైకల్యాలతో బాధపడే ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు చదువుతోపాటు ఫిజియోథెరిపీ, ఇతర వైద్యం కోసం భవిత పాఠశాలలను ప్రభుత్వం 2010లో ఏర్పాటు చేసింది. ప్రతిమండలంలో ఒకటి చొప్పున ఇవి ఉండగా వీటిల్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులను కాంట్రాక్టు ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. పిల్లలను భవిత కేంద్రాలకు తీసుకురావడానికి ప్రయాణ ఖర్చులుగా నెలకు రూ.300 ఇచ్చే ఏర్పాటూ చేసింది. ఈ కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు ఇతర పాఠశాలల్లో మాదిరే పుస్తకాలు, యూనిఫాం, ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. అయితే గత ప్రభుత్వ హయాంలోనే ఈ కేంద్రాల నిర్వహణపై నిర్లక్ష్యం అలముకుందనే విమర్శలు పిల్లల తల్లిదండ్రుల నుండి వస్తున్నాయి.

పరికరాలు లేని భవిత కేంద్రం

అస్తవ్యస్తంగా ఉన్న మరుగుదొడ్లు

చిలకలూరిపేట నియోజకవర్గంలో నాదెండ్ల, యడ్లపాడుతోపాటు చిలకలూరిపేటలోని కృష్ణారెడ్డి డొంకలోని మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ పాఠశాలలో ఒక భవిత కేంద్రం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ కేంద్రాల నిర్వహణకు ప్రతినెలా రావల్సిన రూ.10 వేలు మూడేళ్లుగా రావడం లేదు. విద్యార్థుల కోసం ఉపయోగించాల్సిన వీల్‌చైర్లు, ట్రై సైకిళ్లు, వినికిడి మిషన్లు, ఇతర ఉపకరణాలు, ప్రోత్సాహకాలూ అందడం లేదు. కనీసం మరుగు దొడ్లను శుభ్రం చేసేందుకైనా పినాయిల్, చీపర్లు వంటివి ఇవ్వకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. స్వీపర్లకు సైతం రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

చిలకలూరిపేట మండలంలో సుమారు 180 మందికిపైగా వికలాంగ పిల్లలు ఉంటారనేది అంచనా కాగా వీరిలో 10 శాతం మందే పట్టణంలోని భవిత కేంద్రానికి వస్తున్నారు. రవాణా ఖర్చులు ఇవ్వకపోవడం వల్ల ఎక్కువ మంది రాలేకపోతున్నారని తెలుస్తోంది. గతంలో ఒక్కోక్కరికి నెలకు రూ.300 చొప్పున 10 నెలలపాటు ఇచ్చేవారు. పైగా పిల్లల్ని తీసుకురావాలంటే ప్రత్యేకంగా ఒకరు కూలి పనులు మానుకోవాల్సి రావడం, బాధితుల కుటుంబాలన్నీ కూలి పనులు చేసుకుంటేగాని గడవని పరిస్థితులు ఉండడం మరోకారణం. భవిత కేంద్రాల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు నానాటికీ తగ్గడం పిల్లలు రాకపోవడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రాల్లో సౌకర్యాలను పెంచడంతోపాటు అవసరమైన పరికరాలు సరఫరా, నిర్వహణకు నిధులు మంజూరు సత్వర అవసరంగా తెలుస్తోంది.

రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో సిపిఎం మండల మహాసభ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేశ్వరరాజు అధ్యక్షతన బుధవారం జరిగింది. గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక కొరత వల్ల లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి అవస్థలు పడుతున్నారని అన్నారు. వరద బాధితులకు ఇప్పటికీ సరైన నష్టపరిహారం అందలేదని చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని, పంట కాల్వలకు మరమ్మతులు చేయించాలని, నీటి ఎద్దడి లేకుండా చూడాలని, రైతులకు పెట్టుబడి సాయం అందించాలని, కౌల్దార్లకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. తొలుత సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, ప్రొఫెసర్ సాయిబాబాకు, ఇతర నాయకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతగుడిపాడు, పరగటిచర్ల గ్రామాల శాఖలకు నూతన కార్యదర్శులను ఎనుకున్నారు. సిపిఎం రొంపిచర్ల శాఖ కార్యదర్శిగా అంగులూరి ఫణీంద్ర, సంతగుడిపాడు శాఖ కార్యదర్శిగా బండారుపల్లి నాగేశ్వరరావు, పరగటిచర్ల శాఖ కార్యదర్శిగా పోట్లూరి అంజిరెడ్డి ఎన్నికయ్యారు. సిపిఎం జిల్లా నాయకులు డి.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- మాచర్ల : ఫిర్యాదు అందిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. బుధవారం స్థానిక 30వ వార్డు ప్రధాన ముగురు కాల్వలో సిల్ట్ తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని, అందులో భాగంగా 30వ వార్డులో పారిశుధ్య పనులు చేపట్టామని అన్నారు. ఐదేళ్ల నుండి ప్రధాన ముగురు కాల్వలో పూడికలు తీయకపోవటంతో నీరు పారక మురుగు రోడ్లపై రావటంతో స్థానిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాన కాల్వలో పొక్లెయినర్ ద్వారా పూడికతీత చేపట్టినట్లు చెప్పారు. ఆయనవెంట కమిషనర్ వేణుబాబు, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఉన్నారు.

కందిలో ఆకుచుట్టు పురుగుతో జాగ్రత్త

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకానిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మస్తానమ్మ కంది పొలాన్ని పరిశీలించారు. పైరులో ఆకు చుట్టు పురుగును గమనించారు. ఈ పురుగు కంది పెరిగే దశలో ఆశిస్తుందని, ఆకులను, పూతను చుట్టుకొని లోపల నుండి తినేస్తుందని చెప్పారు. దీనివల్ల దిగుబడిపై తీవ్ర ప్రతికూల ప్రభావం ఉంటుందన్నారు. నివారణకు 1.6 మిల్లీ లీటర్ల మోనోక్రోటోఫాస్ లేదా 2 మిల్లీ లీటర్ల క్వీనాల్ ఫాస్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.నరేంద్రబాబు, విఎఎలు నాగరాజు, మల్లికార్జునరావు, ఎహెచ్ఎ వెంకట రమ్య, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

వర్షాలకు పంటలు దెబ్బతినకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం సూచించారు. మండలంలోని వి.అప్పాపురం, మారేళ్లావారిపాలెం గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కంది, వరి, మిరప పొలాలను పరిశీలించారు. అనంతరం రైతు సేవా కేంద్రాల వద్ద రైతులతో సమావేశమయ్యారు. ఏవో మాట్లాడుతూ కంది పంటలో వెర్రి తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో ఏలీషా, మాజీ సర్పంచ్ బుల్లిశ్వరరెడ్డి, కె.నరేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అశోక్, ఎమ్‌పి కోటేశ్వరరావు, పశువైద్య సహాయకులు నితిన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

వరి పైరులో సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ముందస్తుగా తెగుళ్లను నివారించవచ్చని డిడిఎ ఎం.శివకుమారి అన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లిలో వరి పైరును బుధవారం ఆమె పరిశీలించారు. నత్రజని ఎరువులు అధికంగా వాడటం ద్వారా కలిగే నష్టాలను రైతులకు వివరించారు. అనంతరం లాభదాయక సాగుపై పలు సూచనలు చేశారు. డాట్ సైంటిస్ట్ ఎం.వెంకట్రాములు, గ్రామ వ్యవసాయ సహాయకులు సల్మా, రైతులు పాల్గొన్నారు.

5 నుండి నిరక్షరాస్యులకు 'ఉల్లాస్'

శిక్షణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

వయోజన (15 సంవత్సరాలు నిండిన) నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో నిర్దేశించిన ఫలితాలు సాధించేలా క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసనం, అవగాహన (ఉల్లాస్) జిల్లా స్థాయి కమిటీ కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమేనని ఉల్లాస్ ముఖ్య లక్ష్యాలని చెప్పారు. అలాగే వృత్తినైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య సమానత్వాన్ని అందించడంతోపాటు సంపూర్ణ వయోజనవిద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎంపీడీవో అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో రెండు రోజుల్లోపు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోను, అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో ఆయాలు, వాచ్‌మెన్, కుక్ సర్వే చేసి వీరిలో నిరక్షరాస్యులైన వారిని

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర , జిల్లా, మండల స్థాయి శిక్షణలు పూర్తి చేసి నవంబరు 05 వ తేది నుంచి తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తరగతుల నిర్వహణకు పాఠశాలలోను, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన గదులు గుర్తించాలన్నారు. డిజిటల్ కంటెంట్‌తోపాటు, బోధన ఉన్నందున కంప్యూటర్, టీవీలు ఉన్న గదులను తరగతి గదులుగా గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు మూడు సంవత్సరాల పాటు జరిగే ఈ బోధన కార్యక్రమంలో స్వచ్ఛందంగా సమాజహితం కోసం ఉద్యోగులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, సామాజిక కార్యకర్తలు ఉల్లాస్ కార్యక్రమంలో క్రియాశీల భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డీఆర్డీఏ, ఐసీడీఎస్, విద్యాశాఖ, పంచాయితీ, ఐ అండ్ పీఆర్ శాఖలు సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరక్టర్ బి.జగన్మోహనరావు, డీఆర్డీఏ డీపీఎం మురళి, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఉమాదేవి, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, డిఇఒ శైలజ పాల్గొన్నారు.

మంత్రి అచ్చన్నాయుడికి వినతిపత్రం అందచేస్తున్న డీలర్స్ అసోసియేషన్ నాయకులు

ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్ల సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వ్యాపారంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రికి దష్టికి తీసుకురాగా వాటిని సానుకూలంగా విని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ తరపున వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు వజ్రాల వెంకటనాగిరెడ్డి, కోశాధికారి కొత్తపల్లి విజయకుమార్ , ఉపాధ్యక్షులు చెక్కా రవికుమార్ , భీమవరపు శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులు బుర్రముక్కు సంజీవరెడ్డి, పారేపల్లి వెంకటసత్యనారాయణరావు, ఎం.సురేష్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి రతన్ టాటా

విగ్రహావిష్కరణలో మంత్రి మనోహర్

ప్రజాశక్తి-తెనాలి

ప్రపంచం గర్విచదగ్గ గొప్ప వ్యక్తి రతన్‌టాటా అని, దాతృత్వం చాటుకోవటంలో ఆయనకు ఆయనే సాటని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పట్టణానికి చెందిన సూర్యశిల్పశాల ఆధ్వర్యంలో ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిన కాటూరి ఆర్ట్స్ గ్యాలరీలో తయారైన రతన్ టాటా విగ్రహాన్ని బుధవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్‌టాటా ఎంతో సామాజిక స్ఫూర్తి కలిగిన వ్యక్తన్నారు. డబ్బు సంపాదనే పరమావధి కాకుండా, దానిని విరాళాల రూపంలో సమాజ శ్రేయస్సుకు వెచ్చించిన మహనీయుడని రతన్ టాటాఅని కొనియాడారు. రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని, ఆయన మృతి చెందిన వారంలోగానే విగ్రహాన్ని తీర్చిదిద్దటం శిల్పుల నైపుణ్యానికి అద్దం పట్టిందన్నారు. దేశ విదేశాల్లో సూర్య శిల్పశాల శిల్పులు తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, యువశిల్పి రవిచంద్రను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని

రతన్‌టాటా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి మనోహర్

సూరత్, మైసూరుకు రతన్ టాటా విగ్రహాలను పంపేందుకు తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఒకప్పటి టాటా గ్రూప్ చైర్మన్ జెఆర్‌డి టాటా విగ్రహాన్ని కూడా తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డిఎస్పీ బి.జనార్ధనరావు, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, కాటూరి ఆర్ట్స్ గ్యాలరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

విజేలకు బహుమతులు అందజేస్తున్న ఆదాయ పన్ను శాఖ అధికారులు, హెచ్‌ఎం

కేరళ ప్రభుత్వ విధానాలు దేశానికి ఆదర్శం

ప్రజాశక్తి-తాడేపల్లి

కేరళ వామపక్ష ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు అనుకూల విధానాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు చెప్పారు. బుధవారం ఉండవల్లి ప్రజాసంఘాల కార్యాలయంలో రైతు సంఘం నియోజకవర్గ సమావేశం దాసరి గణేష్ అధ్యక్షతన జరిగింది. శివశంకరరావు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రుణ విమోచన చట్టం అమలుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కే విధంగా చట్టం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్రం ఆడమన్నట్టు రాష్ట్రంలోని పాలక పార్టీలు వినాశనకరమైన రైతు వ్యతిరేక చట్టాలను అమలకు పొందుకోవటం క్షంతవ్యం కాదని విమర్శించారు. రైతులు పండించే చివరి పంట భూముల్లో కూడా నీరందే విధంగా సాగునీరు కాలువలు శుభ్రం చేయాలని కోరారు. రైతాంగం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ అమలు చేయాలని కోరారు. ఐక్య ఉద్యమాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎలా వెనక్కి కొట్టవచ్చు ఢిల్లీ రైతాంగ ఉద్యమం నిరూపించిన అని గుర్తు చేశారు. ప్రపంచ దృష్టి ఆకర్షించిన ఢిల్లీ పోరాట స్ఫూర్తితో ఐక్య ఉద్యమాలకు రైతాంగం సిద్ధం కావాలని కోరారు. ఇప్పటికీ ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పంజాబ్ హర్యానా రాష్ట్రాల్లో జరుగుతున్న పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు సమావేశంలో రైతు సంఘం నాయకులు. కె జగదీశ్వర్ రెడ్డి, జి నాగేశ్వరరావు, ఏ వీర వెంకయ్య, టి భక్తి రెడ్డి, డి సాంబశివరావు, గాంధీ.

సమావేశంలో మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

రామారావు, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22న ఎంబీవికెలో రాష్ట్ర సదస్సు

22వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ రంగ సమస్యలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు శివశంకర్ తెలిపారు. ఈ సదస్సులో కేరళ మంత్రి ఎంబి రాజేష్. అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజు కష్ణన్. ప్రముఖ విద్యుత్ రంగ నిపుణులు డాక్టర్ కే అశోక్ రావు. ఇరిగేషన్ రిటైర్డ్ షిప్ ఇంజనీర్ ఎం వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు సదస్సులు రైతులు. కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆదాయ పన్ను శాఖ అక్టోబర్ 2 నుండి 31 వరకు నిర్వహిస్తున్న 'స్వచ్ఛతాహి సేవ' వారోత్సవాలలో భాగంగా స్థానిక చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు రకాల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్ కం టాక్స్ ఓ.ఎన్.సుప్రియరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న పరిశుభ్ర భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. విద్యార్థులు బాల్యం నుండే తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు.ఆదాయ పన్ను శాఖ అధికారులు జి.అరుణకుమార్, నాగప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం ఖాసిం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆదాయ పన్ను శాఖ అధికారులు కె.రామచంద్రరావు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో శానిటేషన్ డ్రైవ్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించేందుకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకొని విధుల పట్ల అంకిత భావంతో కృషి చేయకుంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం తెల్లవారుజామున పట్టాభిపురం మస్టర్ పాయింట్‌ను తనిఖీచేస రిజిస్టర్లను పరిశీలించి, తగుఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 90 రోజులపాటు ఈ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొనసాగుతుందని, దీని ద్వారా నగరంలో పారిశుధ్యంలో మార్పు కనిపించే విధంగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. పట్టాభిపురం మస్టర్ పాయింట్‌లో కార్మికులు సెలవులు తీసుకున్న రోజులకు, రిజిస్టర్‌లో నమోదు చేసిన రోజుల కు వ్యత్యాసం గమనించి, ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని విధానంలో మార్పు రావాలని, ప్రజారోగ్య కార్మికులకు ఉదయం 5:30, మధ్యాహ్నం 2:30 గంటలకు మస్టర్ కార్యాలయంలోనే ఐరిష్ ద్వారా హాజరు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం అరండల్‌పేట మెయిన్ రోడ్ డ్రైన్లలో పూడిక తీత పనులను పరిశీలించి, పూడికతీత సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. డ్రైన్లమీద ఆక్రమణలు, ర్యాంప్‌లు ఉంటే తొలగించుకోవాలని సదరు యజ మానులకు తెలియచేయాలని ఆదేశించారు. లాలాపేటలో పలు ప్రాంతాలను పరిశీలించి డ్రైన్‌లు రోడ్ క్రాసింగ్ పాయింట్ల వద్ద కల్వర్ట్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని, అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో అధికారులు సుందర్రామిరెడ్డి, నాగభూషణం, రమేష్‌బాబు, కార్పొరేటర్ చిస్టి తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు వద్దు

ప్రజాశక్తి-తాడేపల్లి : నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపులు వద్దని తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్స్ మహిళలు ముక్తకంఠంతో చెబుతున్నారు. తాడేపల్లిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బైపాస్ రోడ్డు అపార్ట్మెంట్ల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఆసాంఘిక శక్తులకు ఈ ప్రాంతం నిలయంగా మారుతుందని వాపోతు న్నారు. ప్రస్తుతం తాము నిర్భయంగా రాత్రివేళ అయిన రాగలుగుతున్నామని, తమ పిల్లలు ధైర్యంగా ఇళ్లకు వస్తున్నారని తమ మనోభావాలు వ్యక్తం చేశారు. మద్యం షాపులు ఏర్పాటు అయితే రోడ్లపై చిందులు వేస్తూ చేసే చేష్టలు భరించలేమని , మద్యం కల్చర్ మాకొద్దని మహిళలు తమ మనోభావాలు వారి మాటల్లోనే...

నివాస ప్రాంతాల మధ్య వైన్ షాప్ వద్దు : రమ్య

గౌరవంగా జీవించే తమ అపార్ట్మెంట్ల మధ్యలోకి వైన్ షాపు వద్దే వద్దు. దీనివల్ల రాబోయే కాలంలో అనేక సమస్యలు ఎదుర్కొంటాం. వైన్ షాప్ ఏర్పాటు చేస్తే ఆందోళన ఉధృతం చేస్తాం.

ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం : సుధారాణి

నివాస ప్రాంతాల మధ్య వైన్ షాప్ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం. నాతోపాటు అపార్ట్మెంట్‌లో ఉన్న మహిళలందరూ ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ప్రజల అభిప్రాయాన్ని దష్టిలో పెట్టుకుని వైన్ షాప్ నిర్మాణాన్ని విరమించుకోవాలి.

ఇక్కడ ఏర్పాటు చేయటం సముచితం కాదు : క్రాంతి

అనేకమంది డాక్టర్లు, లాయర్లు, అభ్యుదయ వాదులు ప్రముఖులు సమాజ అభివృద్ధి కోరేవారు ఇక్కడ నివాసం ఉంటున్నారు. ఇటువంటి ప్రశాంతమైన ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయటం వ్యతిరేకిస్తున్నాం. వీటి వల్ల పిల్లలు , వృద్ధులు ఆందోళనకు గురవుతున్నారు.

రేపటి నుండి జిల్లాస్థాయి చెస్ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఈనెల 18న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల, బాలికల చదరంగం పోటీలు నిర్వమిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రెటరీ ఎం.రవికుమార్, హెచ్‌ఎం షేక్.ఎండి.ఖాసిం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన వారు ఈ పోటీలకు అర్హులని, చెస్‌బోర్డు, కాయిన్స్ క్రీడాకారులే తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుండి వయస్సు నిర్ధారణ ధృవపత్రం, ఆధార్ జిరాక్స్, స్టడీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని తెలియజేశారు.

రేపటి నుండి గ్రామ సభలు

ప్రజాశక్తి - యద్లపాడు

ఈనెల18వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు జరిగే రెవెన్యూ గ్రామ సభల్లో దేవాదాయ ధర్మాదాయ, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొంటారని తహశీల్దార్ కె.విజయశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా సభల తేదీలను వివరించారు. 18న కొండవీడు, 22న చెంగీస్‌ఖాన్‌పేట, 23న మైదవోలు, 24న సొలస, 25న తిమ్మాపురం, 26న ఉన్నవ, 30న మద్రిపాలెం, వచ్చేనెల 1న వంకాయలపాడు, 2. కారుచోల, 5న సందిపూడి, 6న తుర్లపాడు, 7న జాలాది, 8న యద్లపాడులో సభలు ఉంటాయని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన సమస్యలేమైనా ఉంటే ఆయా గ్రామ సభల్లో తెలిపి పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. చుక్కల భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలనూ పరిష్కరిస్తామని తెలిపారు.

వాటర్ స్కీమ్ మరమ్మతులకు రూ.40 లక్షలు

ప్రజాశక్తి- మాచర్ల

దుర్గి మండలంలోని ధర్మవరంలోని తాగునీటి వాటర్ స్కీమ్ మరమ్మతులకు రూ.40 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కుమార్‌రాజు బుధవారం తెలిపారు. గ్రామీణ నీటి పారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ధర్మవరం వాటర్ స్కీమ్ ద్వారా ఏడు గ్రామాలకు తాగునీరు అందుతుందని తెలిపారు. ఈ స్కీమ్‌లో స్లో శాండ్ ఫిల్టర్ బెడ్స్ చెడిపోవటం వల్ల నీటి సరఫరా నిలిచిందన్నారు. మరమ్మతులకు జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.40 లక్షలను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. ఎఇతో కలిసి స్కీమ్‌ను పరిశీలించామని, త్వరలోనే పనులు పూర్తి చేసి తాగునీరు అందిస్తామని చెప్పారు.

కాపు సంఘం నాయకులు సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కాపుసంఘం సత్తెనపల్లి తాలూకా మాజీ ప్రధాన కార్యదర్శి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మార్తాల సుబ్బారావు బుధవారం రాత్రి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మరణించారు. సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాల మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తం, సీనియర్ న్యాయవాది పక్కాల సూరిబాబు, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రియల్ ఎస్టేట్ వ్యాపారి మట్టా బాబు తదితరులు సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సుబ్బారావు అంత్యక్రియలు గురువారం ఉదయం 11 గంటల తర్వాత జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

పన్నులు సకాలంలో చెల్లించండి : కమిషనర్

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

ఇంటి, నీటి పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు కోరారు. బుధవారం మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ ప్రధాన రహదారిలో ఉన్న ఇళ్లు, షాపుల కొలతలను కమిషనర్ పరిశీలించారు. ప్రధాన రహదారిలోని షాపులు, గృహాలు, పొడవు, వెడల్పు, స్లాబ్ విస్తీర్ణం కొలతలు చేపట్టారు. గతంలో వేసిన కొలతలను ప్రస్తుత కొలతలను పరిశీలించి ఆస్తి పన్ను వేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంగయ్య, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానికు నివాసులతో మాట్లాడుతున్న కమిషనర్

పల్లె వారోత్సవాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వైసిపి పాలనలో జల్ జీవన్ మిషన్ జీవాన్ని తీసేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మురికిపూడిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. జల్ జీవన్ మిషన్ కింద మంజూరైన రూ.60 లక్షలతో పీడబ్ల్యూఎస్ పథకం పునరుద్ధరణ, కుళాయిల ఏర్పాటు, రూ.60 లక్షలతో బైపాస్ రోడ్డు నిర్మాణం, రూ.15 లక్షలతో సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - అమరావతి

పల్లె పండుగలో భాగంగా మండలంలోని ఎనికేపాడులో రూ.కోటితో బిసి రోడ్డుకు, అమరావతిలో రూ.50 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాల్వలకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం శంకుస్థాపన చేశారు. టిడిపి మండల అధ్యక్షులు ఎం.విష్ణు, ఎంపిపి ఎం.హనుమంతరావు, బి.జగదీష్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

మండంలోని పాల్వాయిలో రూ.20 లక్షలతో సిసి రోడ్డుకు సర్పంచ్ ఎం.విజయలక్ష్మి లచ్చిరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపిడిఒ సరోజినీదేవి, ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఏపీవో జైచంద్ర, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సొంటిరెడ్డి నాగమ్మ నర్సిరెడ్డి, ఎం.హనిమిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నూజెండ్ల

పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని ఎంపిపి ఎం.జయరామిరెడ్డి, జెడ్పిటిపి జె.సుబ్బులు రామయ్య అన్నారు. మండలంలోని మృత్యుంజయపురం, లింగముక్కపల్లె, నాగిరెడ్డిపల్లె, చింతలచెరువు, ఐనవోలు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఎంపిడిఒ ఉమాదేవి, సర్పంచ్ బి.పావని, నాయకులు ఎం.సుబ్బారావు, వి.పేరయ్య, బుల్లియ్యనాయుడు,ఆర్.బుజ్జి, ఏపీవో ఆంజనేయరాజు, ఏఈ అల్లాబక్షు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని 88 తాళ్లూరులో బుధవారం పల్లె పండుగలో భాగంగా రూ.2.30 లక్షలతో గోశాలకు సర్పంచ్ ఏసుమ్మ గంగయ్య శంకుస్థాపన చేశారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మల్లయ్య, ఎపిఒ బి.వెంకటేశ్వరరావు, ఎన్.భూపతిరావు, కె.నరసింహారావు, బి.నరసింహారావు, తిరుపతిరావు, పెద్దబ్బాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వెల్దుర్తి

పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీరాంపురం తండాలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకుకు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ప్రసాద్‌రావు శంకుస్థాపన చేశారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తపుల్లారెడ్డి గూడెంలో సీసిరోడ్డుకు జూలకంటి అక్కిరెడ్డి శంకుస్థాపన చేయగా మాజీ సర్పంచ్ దేశావత్ మల్లయ్య నాయక్, ఆంజినాయక్, రామకృష్ణ, నాగ మల్లయ్య నాయక్, పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి ప్రసాదు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యద్లపాడు

మండలంలోని కొత్తపాలెం, సొలస గ్రామాల్లో అభివృద్ధి పనులకు అధికారులు, టిడిపి నాయకులు శంకుస్థాపన చేశారు. కొత్తపాలెం 8 లక్షలు, కొత్త సొలసలో రూ.9 లక్షలు, సొలసలో రూ.7 లక్షలతో పనులు చేపట్టనున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.సాయిబాబా, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఒ హేమలతదేవి, పంచాయితీ కార్యదర్శి డి.వెంకట్రావు, ఎన్వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి 'ఫుడ్ బాస్కెట్'

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని నందిరాజుపాలెంలో ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రైతు సాధికార సంస్థ ఆరోగ్యం, పోషకాహారం విభాగం ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రకతి వ్యవసాయ అధికారి కె.అమలకుమారి మాట్లాడుతూ రసాయన రహిత ఆహార పదార్థాలు పూర్తి స్థాయిలో తీసుకోవడం వల్ల అనారోగ్యం పైన ఖర్చు తగ్గుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలోనూ అన్ని రకాల ఆహార పదార్థాలు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో స్థానికంగా పండించి తినే దిశగా సాగాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్సు పర్సన్ బి.శైలజ, మౌనిక, ఎంటియల్ టి.పవన్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ కార్యకర్తలు ఎన్‌ఎఫ్‌ఎఫ్ ధర్మతేజ, ఎమ్‌టిలు వీరమ్మ, ఆనంతలక్ష్మి, అంజలి, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

కృషి వికాస్ యోజన'పై అవగాహన

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా మండల పరిధిలోని పొడపాడులో రైతులకు జిల్లా వనరుల కేంద్రం నరసరావుపేట వ్యవసాయాధికారి పల్లపోతు ప్రవీణ్ బుధవారం శిక్షణిచ్చారు. ఎరువులను విచక్షణా రహితంగా వాడటం వలన భూసారం తగ్గటమే కాకుండా వాతావరణ కాలుష్యం పెరుగుతుందని చెప్పారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వాడాలని, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడటం వల్ల భూసారాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపైపు మళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ.శాంతి, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి ఆర్.సతీష్, స్థానికులు కె.హనుమంతరావు, రైతులు పాల్గొన్నారు.



పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని బాపూజీ చారిటబుల్ ట్రస్ట్‌లో జవ్వాజి బుచ్చిబాబు ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. తిరుమల శ్రీనివాసరావు, షేక్ కరీం, బన్నీ, హరిబాబు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ : మండలంలోని నాగిరెడ్డిపాలేనికి చెందిన టిడిపి కార్యకర్త దుర్గి ఆశీర్వాదం మంగళవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. మట్టి ఖర్చులు నిమిత్తం టిడిపి గ్రామ అధ్యక్షుడు బద్దూరి వీరారెడ్డి రూ.5 వేలను మృతుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వి.సీతారామిరెడ్డి, చింతారెడ్డి, చిన్న రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, కృపారావు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణానికి చెందిన తిరుమలయ్య, రాజేశ్వరి దంపతుల కవల పిల్లలు అనారోగ్యంతో చికిత్స పొందగా వారు సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. రూ.4 లక్షలు మంజూరవగా చెక్కును ఎమ్మెల్యే పుల్లారావు బుధవారం తన నివాసంలో లబ్ధిదార్లకు అందించారు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్ పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి - వినుకొండ

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పరిచయ కార్యక్రమం వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో ఉన్న వై కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. రాజేంద్రప్రసాద్‌తోపాటు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడారు.

వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనదారులు, విద్యార్థులు, త్రిబుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్, చేయరాదని మంగళగిరి రూరల్ సిహెచ్ వెంకట్ వాహనదారులను హెచ్చరించారు. బుధవారం మంగళగిరి మండలం గణపతి నగర్, విజయ్ కాలేజీ, ఆత్మకూరు వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియమాలను పాటించాలని విద్యార్థులకు వాహనదారులకు తెలియజేశారు. అలాగే సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానా విధించడం జరుగుతుందని రూరల్ ఎస్ఐ వెంకట్ వాహనదారులకు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ రోడ్డుపై కి వస్తున్నా వ్యాపారులకు, తోపుడు బండ్లను, దూరంగా ఉంచుకోమని అలాకాకుండా రోడ్డుపై ఉంచితే ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహనదారులకు, నడిచి వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, తోపుడు బళ్ళు రోడ్డుపైకి రాకుండా చూసుకోవాలి అని వ్యాపారస్తులకు, తోపుడు బండ్లు పెట్టుకునే వాళ్ల ట్రాఫిక్‌నకు అంతరాయం కలిగించకుండా, చూసుకోవాలన్నారు. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ హెచ్చరించారు.

పల్లెల్లో పట్టణ తరహా సౌకర్యాలు

పల్లె పండుగలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తాడికొండ

పట్టణ ప్రాంతాల్లో ఉన్న వసతులను గ్రామ పంచాయతీల్లో కూడా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. బుధవారం తాడికొండ మండలంలో మోతడకలో నిర్వహించిన పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఆర్‌డిఒ శ్రీనివాసరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ.15 కోట్లతో 160 పనులు అన్ని గ్రామ ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందన్నారు. అక్టోబర్ 20 వరకు ఉపాధి నిధులతో పాటు, 15వ ఆర్థిక సంఘం నిధులను కూడ ఉపయోగించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మోతడకలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, గోడౌన్ పున: ప్రారంభం చేశారు. తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలను పునర్జీవింప చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోతడక గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. అగ్రికల్చర్ గోడౌన్ ను రూ.4 లక్షల నిధులతో మరమ్మతులు చేపట్టి రెండవ దఫా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్సీ కాలనీలో యంపి లాడ్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి , దాత జంబుల సుబ్బారావు రూ.7 లక్షల సహాయంతో బీసీ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయితీలకు డబ్బులు ఎక్కడ వున్నాయో తెలిసేది కాదని , పంచాయితీ సర్పంచ్ లు ధర్నాలు చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలానికి రూ.75లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ వి.శంకర్ , తాడికొండ మండల తహాశీల్దార్ నాసరయ్య , యంపీడీఓ సమతా వాణి , గ్రామ సర్పంచ్ యడ్లపల్లి పార్వతి , యంపీటీసీ కంచర్ల సాంబశివరావు , టిడిపి నాయకులు కంచర్ల శివరామయ్య , మండల క్లస్టర్ ఇన్ చార్జ యడ్లపల్లిసాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మోతడకలో అభివృద్ధిపనులు ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

చేబ్రోలులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల

ప్రజాశక్తి చేబ్రోలు : పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో మండలంలో స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్. బుధవారం మొత్తం రూ.72 లక్షలు తో పలు సీసీ రోడ్లకు, సీసీ డ్రెయిన్లు,మంచి నీటి బోర్లకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం గ్రామాల్లో చేయబోవు అభివృద్ధి పనులలో ఇది ప్రారంభమే అని అన్నారు. కార్యక్రమంలో ఎం పి డి ఓ కె లలిత, ఈ ఓ పి ఆర్ డి టి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా నైపుణ్య గణన సర్వే : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడిన నైపుణ్య గణన సర్వే వేగావంతగా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామని కమిషనర్ అలీం భాషా బుధవారం తెలిపారు. నైపుణ్య గణన సర్వేను సెప్టెంబరు 30 నుంచి ప్రారంభించటం జరిగిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు సర్వేలో వచ్చిన అంశాలు ప్రకారం సర్వేను మెరుగ్గా నిర్వహించటానికి చర్యలు తీసుకుంటున్నామని, సర్వే కోసం ఎన్యూమరేటర్లుగా మంగళగిరి నియోజకవర్గంలోని సచివాలయ ఉద్యోగులకు, నగరపాలక సంస్థ సిబ్బందికి ఇప్పటికే శిక్షణ అందించి ప్రతి రోజు ఉదయం నుండే సర్వేనిర్వహించుట జరుగుతుందని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ రూపొందించిన నైపుణ్య యాప్‌లో ఇంటింటికి వెళ్ళి కుటుంబంలోని వారందరి నైపుణ్యాల వివరాలను నమోదు చేస్తాన్నారు. ఈ సర్వే పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక సూపర్వైజర్ అధికారులను నియమించామని అదే విధంగా మరో 10 రోజుల పాటు కొనసాగనున్న ఈ నైపుణ్య గణన సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్లుకు అవసరమైన వివరాలు అందించి త్వరగా సర్వే పూర్తి అయ్యేలా ప్రజలందరు సహకారం అందించాలని కోరారు.

మేడికొండూరులో డాక్యుమెంట్‌లను పరిశీలిస్తున్న అధికారులు

ట్రాన్స్ఫార్మర్ పై పిడుగు - విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - దుగ్గిరాల

దుగ్గిరాలలోని సినిమా హాల్ సమీపంలో ఉన్న ట్రాన్స్ఫా ర్మర్ పై బుధవారం మధ్యాహ్నం పిడుగు పడి విద్యుత్‌కు అంత రాయం కలిగినది. ఉరుములు మెరుపులతో అరగంట సేపు తీవ్రస్థాయిలో కురిసిన వర్షంలో పిడుగు పడింది. విద్యుత్‌కు అంతరాయం కలగడంతో సిబ్బంది సకాల ంలో స్పందించి తాత్కాలికంగా మరో ట్రాన్స్ఫార్మర్ బిగించి కరెంటును పునరుద్ధరించారు. ట్రాన్స్‌కో ఎఇ సిహెచ్ వసం తరావు మాట్లాడుతూ క్రొత్త ట్రాన్స్ఫార్మర్ వచ్చేవరకు తాత్కా లికంగా మరో ట్రాన్స్ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

కొనసాగుతున్న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆవరణలో 14వ రోజు బుధవారం ఉచిత వైద్య శిబిరం లో ఇందిరానగర్ యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష ఉచితంగా మందులు అందజేశారు. ఎన్నారైలు కొట్టి వాయునందనరావు, రామాను జరావు, రామ్ ల ఆధ్వర్యంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్, చెన్నై శంకర నేత్రాలయ కంటి వైద్యశాల సహకారంతో మంగళగిరికి చెందిన స్వర్గీయ రాఘవరపు వసుంధర జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న శిబిరంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 20వ తేదీ వరకు కంటిపొర పరీక్షలు 18 నుండి 22 వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. లెన్స్‌తో కలిపి సుమారు రూ.25 వేలు అయ్యే ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు గాదంశెట్టి సుజాత, ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శ్రేష్టి, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, అన్నం నాగబాబు, తిరుమల శెట్టి హనుమంతరావు సందర్శించారు.

పింఛను పునరుద్ధరించాలని లోకేష్‌కు వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

గత ప్రభుత్వంలో నిలిపివే రైతు కూలీ పెన్షన్ పునరుద్ధరించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని మంగళగిరి మండలం ఎర్రబాలెంకు చెందిన సిహెచ్ రమాదేవి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు బుధవారం దరఖాస్తు అందజేశారు. లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు మంగళగిరి నియోజకవర్గం నుండి గాక ఎన్టీఆర్ జిల్లా ప్రకాశం చిత్తూరు జిల్లాల నుండి అనేక విజ్ఞప్తి బాధితులు అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న తనకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రవీంద్ర పాడు గ్రామానికి చెందిన పి సాంబశివరావు మంత్రిని కోరారు. హెచ్ఐవి వ్యాధితో బాధపడుతున్న తనకు మందులు కొనుగోలు కోసం ఆర్థిక సాయం చేయాలని షేక్ నసీమా కోరింది. పక్షవాతంతో బాధపడుతున్న తనకు మందులు కొనుగోలు కోసం. వైద్యం కోసం ఆర్థిక సాయం చేసిన ఆదుకోవాలని తాడేపల్లి రూరల్ మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన బి కృష్ణారావు కోరారు. ఇంజనీరింగ్ చదివి ఖాళీగా ఉంటున్నానని, ఉద్యోగం ఇప్పించి తనను ఆదుకోవాలని తాడేపల్లి పట్టణం నులకపేటకు చెందిన ఏ పెద్దిరాజు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండల కేంద్రంలో పులి వాగు పై ఉన్న ఆక్రములను తొలగించాలని సుబ్బారెడ్డి మంత్రికి అర్జీ అందజేశారు. సమస్యలు సానుకూలంగా విన్న మంత్రి లోకేష్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రాతూరులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు టీడీపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, అస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ప్రాతూరు గ్రామం, పరిసరప్రాంత ప్రజలకు కార్డియాలజీ, రుమటాలజీ, జనరల్ మెడిసిన్, బీ.పి, జి.ఆర్.బి.ఎస్, ఈ.సి.జి, ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా అరవపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్ స్ఫూర్తితో ప్రాతూరు పరిసరప్రాంత ప్రజలకు ఆస్టర్ రమేష్ హాస్పటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ మెడిసిన్, బీ.పి,షుగర్ ఈ.సి.జి, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.ప్రసాద్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రస్తుత పరిస్థితులలో ఎటువంటి ఉద్యోగాలు పొందాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మరియు సి ఈ సి విభాగ అధిపతి ఎం సుమన్ విద్యార్థులకు తెలిపారు. మండలంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సిఇసి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పై ప్రాథమిక అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలని సలహానిచ్చారు. పదో తరగతి ఇంటర్ తర్వాత కూడా ఉద్యోగ అవకాశాలు ఉంటాయని విద్యార్థి విభాగ అధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్ ప్రసాద్ తెలిపారు. కంప్యూటర్ విద్యను సాంకేతిక పరిజ్ఞానం కోసమే వినియోగించాలని దుర్వినియోగపరచరాదని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంథోనీ రాజు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారంపై విచారణ

ప్రజాశక్తి - మేడికొండూరు

వ్యవసాయం సీజన్ ఆరంభంలో ప్రకృతి వైపరీత్యాల ప్రభావంతో సాగు చేస్తున్న పంట రకాలుగా నష్టాలు పాలైంది. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ - క్రాప్ నమోదు చేపట్టింది. గ్రామాలలో ఈ క్రాప్ నమోదులో అవకతవకలు జరిగాయని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో మేడికొండూరు మండలంలో వంట నష్టపరిహారం పూర్తిస్థాయి వివరాలు సేకరించాలని కలెక్టర్ఆదేశాలతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను బుధవారం రీ ఎంక్వయిరీ చేపట్టారు. మండలంలోని సిరిపురం, మెడికొండూరు, వెలవర్తిపాడు, మందపాడు, పొట్లపాడు, వరగాని, కొర్రపాడు, పాలడుగు గ్రామాలలో అధికారులు తనిఖీ చేసి, పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు రోజులు పాటు కొనసాగే ఈ పరిశీలనలో గురువారం కూడా మూడు బృందాలగా ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతుందని ఎంక్వయిరీ పరిశీలనాధికారి ఏ డి ఏ తిరుమల దేవి తెలిపారు.

స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి - మంగళగిరి : స్వర్ణకారుల కలలను సహకారం చేస్తూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ఐటీ విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్‌కి స్వర్ణకారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని శ్రీ లక్ష్మీనరసింహా వెల్ఫేర్ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని షరాఫ్ బజార్ లోగల శ్రీ లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు ఆనందోత్సవాలతో స్వర్ణకారులు బాణాసంచా కాల్చి, సీట్లలో పంచిపెట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మంది స్వర్ణకారులు ఉన్నారని కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ వెల్ఫేర్ గోల్డ్ స్మిత్ అసోసియేషన్, గుంటి నాగరాజు, గాజుల శ్రీనివాసరావు, కందుల నాగార్జున, పడవల మహేష్, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్, శ్రీ లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ వారు స్వర్ణకారులు పాల్గొన్నారు.

వర్సిటీ దూరవిద్య పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం గురువారం (17వ తేదీ) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన యూజీ, పీజీ పరీక్షలను వాయిదా వేసినట్లు దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి. రామచంద్రన్ బుధవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా విస్తరించిన అల్పపీడన ద్రోణి వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల అనుకూలించని నేపథ్యంలో 17వ తేదీ నుంచి జరగాల్సిన మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశామని, ఈనెల 27 నుంచి జరగాల్సిన రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. వాయిదా వేసిన 1వ, 3వ సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 17వ తేదీ నుంచి నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు విద్యార్థులకు ఈ సమాచారం అందజేయాలని ఆదేశించారు.

జిల్లా ఉపాధి కార్యాలయంలో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 18న మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సిఎల్, టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్, ఫెయిర్‌డీల్ క్యాపిటల్, సూర్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమోలజీ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటున్నాయన్నారు. టెన్త్, అలాగే ఇంటర్ (నాన్ మ్యాథ్స్) పూర్తి చేసిన వారు, డిగ్రీ, బి.టెక్, పీజీ కోర్సులు చదువుకున్న వారు, 19-35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి బయోడేటాతో హాజరు కావాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ఇంటర్వ్యూలు జరుగుతాయని, కావున జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ తదితరులు

సుమేధా హైస్కూల్లో వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలోని ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా సుమేధా హైస్కూల్ విద్యార్థులకు ఐసిఐ గుంటూరు వారు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు డాక్టర్ ఆతుకూరి వీరరాఘవ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చాలా పేదరిక కుటుంబం నుంచి వచ్చి, కష్టపడి చదువుకొని ఒక శాస్త్రవేత్తగా, దేశానికి రాష్ట్రపతిగా తన సేవలు అందించారన్నారు. విద్యార్థులు కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో సుమేధా హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఐసిఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన చికిత్సలు

సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వేర్వేరు ప్రాంతాల నుంచి 108 వాహనాల్లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సత్వరమే వైద్య సేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్ కుమార్ చెప్పారు. బుధవారం రోగులకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల 108 కో ఆర్డినేటర్లు, ఈ సి జి టెక్నిషియన్లు, సి యం ఓ, ఆర్ యం ఓ ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ ప్రమాదం జరిగిన క్షతగాత్రులను, అత్యవసర చికిత్స కోసం 108 వాహనాల్లో వచ్చే రోగులకు వైద్య సేవల్లో ఆలస్యం జరగకుండా ఉండేవిధంగా ప్రణాళిక లను రూపొందిస్తే ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. రోగులను బ్రతికించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొట్లాది రూపాయలను ఖర్చు పెడుతోందని ఆయన చెప్పారు. ప్రమాదం లో ఉన్న రోగులను బ్రతికించడం అందరి కి బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. అందుకు 108 వాహన వైద్య సిబ్బంది ఆసుపత్రి లోని సి యం ఓ, ఆర్ యం ఓ లకు సమాచారం అందించగలిగితే వెంటనే వెంటిలేటర్ సౌకార్యం తో పాటు అన్నీ విభాగల వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

హిందూ ఫార్మసీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో బుధవారం దివిస్ లాబొరేటరీస్ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 37 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈకార్యక్రమానికి దివీస్ లాబొరేటరీస్ హెచ్.ఆర్.డి ప్రతినిధులు కె.రామకృష్ణ, సి.నవీన్ పాల్గొని విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈఇంటర్వ్యూలో ఎంపికైన వారికి దివీస్ లాబొరేటరీస్ మేనేజ్‌మెంట్‌వారు నెల రోజులలో జాబ్‌ఆఫర్ పంపనున్నట్లు హెచ్.ఆర్.డి. మేనేజర్ తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధు సూదనరావు, దివీస్ ల్యాబ్ ప్రతినిధులను అభినందించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి.సీతారామయ్య, డాక్టర్ ఎ.ప్రత్యూష, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దివీస్ లేబొరేటరీస్ ప్రతినిధులు

మాతృ మరణాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ మాతృమరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వైద్యశాఖాధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లాస్థాయి మాతృమరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలో గత ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు కొల్లిపర మండలం మున్నంగి, మంగళగిరి మండలం కొప్పురావురు కాలనీ, గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు, గుంటూరు తూర్పు మండలం గుంటూరువారితోట, రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సంభవించిన ఐదు మాతమరణాలపై సంబంధిత వైద్య అధికారులు, బాధితుల బంధువులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వైద్య అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణుల ఆరోగ్యం పరిరక్షించేందుకు, వారు సుఖంగా ప్రసవిం చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, వాటిని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరు తుందన్నారు. మాతృమరణాలపై కారణాలను విశ్లేషించి భవిష్యత్తులో ఇదే తరహాలో మరణాలు జరుగకుండా మెరుగుపరచుకోవాల్సిన వైద్యసేవలపై నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులకు రక్తహీనత కారణంగానే ఎక్కువగా ప్రసవాలు ప్రాణంతకంగా మారుతున్నందున గర్భం దాల్చిన మూడవ నెల నుండే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందాలని, వారిలో హిమోగ్లోబిన్, ప్లేట్‌లెట్స్ పెరిగేలా మందులు ఇవ్వడంతోపాటు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. హై రిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి సమీపంలో వున్న జిల్లా ఆసుపత్రికి ట్యాగ్ చేయడంతో పాటు, ప్రసవానికి ముందుగానే వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు ప్రభుత్వం కల్పించిన ఉచిత రవాణా సదుపాయాన్ని ఉప యోగించుకోవాలని కోరారు. సమావేశంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ విజయలక్ష్మి , డిసిహెచ్ ఎస్ ఎం.మజీదాబి, డిఐఒ డాక్టర్ లక్ష్మానాయక్, అసిస్టెంట్ డియంహెచ్‌ఓ డాక్టర్ అన్నపూర్ణ , ఎన్‌సిడి ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

24 నుంచి ఎఎన్‌యు యూత్ ఫెస్టివల్స్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ యూత్ ఫెస్టివల్స్ ఈనెల 24 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు యూత్ ఫెస్టివల్స్ 2024 కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్. మురళీమోహన్ బుధవారం తెలిపారు. యూత్ ఫెస్టివల్స్‌కు సంబంధించి అన్ని కళాశాలలకు సమాచారం పంపామని పేర్కొన్నారు. మ్యూజిక్, థియేటర్, ఫైన్ ఆర్ట్స్, క్విజ్, లిటరరీ ఈవెంట్స్ అంశాలలో విద్యార్థులకు పోటీలు జరుగుతాయన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత, సాంస్కృతిక పోటీలలో ప్రతిభను ప్రదర్శించేందుకు యూత్ ఫెస్టివల్స్ ఒక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. యూత్ ఫెస్టివల్స్‌కు అడిషనల్ కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ పి .జాన్సన్ వ్యవహరిస్తారని మురళీమోహన్ తెలిపారు.

ఒమేగాలో కొలొస్టమి కేర్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక ఒమేగా కాన్సర్ హాస్పిటల్‌లో కొలొస్టమి కేర్ క్లినిక్ పెయిన్ మేనేజ్మెంట్ సెంటర్‌ను చీఫ్ సర్జికల్ అంకాలజిస్ట్ మరియు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎం జి నాగ కిషోర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం జి నాగ కిషోర్ మాట్లాడుతూ కొలొస్టమి, దీర్ఘకాలంగా నొప్పి సమస్యలను ఎదుర్కొంటున్న రోగుల కోసం ప్రత్యేకమైన సదుపాయాలను అందించటానికి కొత్త కొలొస్టమి కేర్ క్లినిక్ దీర్ఘ కాలిక నొప్పి నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వ్యక్తిగత కొలొస్టమి కేర్ నిపుణుల బందం కొలొస్టమి నిర్వహణకు అవసరమైన శిక్షణ మరియు మద్దతు అందిస్తుందని తెలిపారు. పెయిన్ మేనేజ్మెంట్ క్లినిక్ ద్వారా సాధారణంగా తీసుకునే మందుల నుంచి ప్రత్యేక చికిత్స వరకూ అన్ని రకాల నొప్పి నిర్వహణ చికిత్సలు అందించనున్నామన్నారు. ఒమేగా హాస్పిటల్ క్యాన్సర్ స్పెషలిస్ట్ హెల్త్ టీమ్ తో పాటుగా హాస్పిటల్ కు చెందిన నిర్వహణ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

సెంటర్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ నాగకిషోర్

సంప్రదాయ వంటలను డిజిటలైజ్ చేయండి

తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ జిఎం ఎన్‌వి క్రిష్ణప్రసాద్ పోలిశెట్టి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులందరూ మీఇంట్లో ఉండే అమ్మమ్మల దగ్గర నుంచి వారి తరంలో సాంప్రదాయ వంటలను ఎలా తయారు చేసేవాళ్లో తెలుసుకుని, ఆవిధానాన్ని డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందించాలని తెనాలి డబుల్‌హార్స్ గ్రూప్ జనరల్ మేనేజర్ ఎన్‌వి క్రిష్ణప్రసాద్ పోలిశెట్టి సూచించారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ' రైట్ టు ఫుడ్ ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ బెటర్ ఫ్యూచర్' అనే ఇతివృత్తంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌వీ క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలకు ప్రొటీన్‌లు కలిగిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండు తెలుగు రాష్ట్రాలలో 70 సంవత్సరాలకు పైబడిన మహిళలను సంప్రదిస్తే వారు వివిధ రకాలైన వంటల తయారీ విధానాలను తెలియజేశారని పేర్కొన్నారు. ఈ వంటల తయారీ విధానం ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఉందని వెల్లడించారు. అందులో ఇప్పటి తరం వారికి కొన్ని వంటలు కూడా తెలియకపోవడం చాలా బాధాకరమన్నారు.

అందుకని విద్యార్థులు మీఇంట్లో ఉన్న అమ్మమ్మల దగ్గర నుంచి సాంప్రదాయ ఆహారపు అలవాట్లను భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అందరూ 'హీట్ అండ్ ఈట్' కాన్సెప్ట్‌కు అలవాటు పడుతున్నారని, ఈ విధానం వలన దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలకు గురవుతారన్నారు. ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండటానికి మంచి ఆహారం, వ్యాయామం, నిద్ర అవసరమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండి, శ్రద్ధగా చదువుకునే విద్యార్థులు జీవితంలో ఏ అవకాశాన్నయినా అందిపుచ్చుకోగలరని అన్నారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఆకలి, పేదరికం, పోషకాహార లోపం వంటి సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకోవాలన్నారు. సమాజంలో ఆకలి, కడుపు నిండా భోజనం లేకుండా ఉన్నవారికి సాయం చేయడంపై దృష్టి సారించాలన్నారు. అంతేకాకుండా ప్రజలందరికీ ఆహారం ప్రాముఖ్యత, ఆహార భద్రత, పోషకాహార ఆవశ్యకత, సక్రమమైన ఆహారం తీసుకోవడం వలన కలిగే లాభాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, డిబేట్, వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.